క్లుప్తంగా

సత్యసాయి బాబా ఆరాధనోత్సవం



పండ్లు పంపిణీ చేస్తున్న సత్య సాయి సేవాసమితి సభ్యులు

రామాయంపేట(మెదక్): పట్టణంలో బుధవారం భగవాన్ సత్యసాయి బాబా వారి ఆరాధనోత్సవాన్ని సత్యసాయి సేవాసమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, అష్టోత్తర శతనామవళి, హారతి నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్‌లు, బస్టాండ్‌లో పులిహోర, జిలేబి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాచం శంకరయ్య, పైడి బాలకిషన్, గౌరీశంకర్, పైడి భానుశేఖర్, భూలక్ష్మి, రాజయ్య, రాజు, నంగునూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న విగ్రాం శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట(మెదక్): మండల బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, కేంద్ర ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ బుధవారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, రవిగౌడ్, గంగారాం తదితరులు ఉన్నారు.

ఘనంగా రథోత్సవాలు



రథోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, నాయకులు

తూప్రాన్: పట్టణ కేంద్రంలో సీతారాముల రథోత్సవాలు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక ఆలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నారాయణ గుప్తా, రవీందర్ గుప్తా, నర్సోజి, సత్తయ్య, లింగం, శ్రీనివాస్ చారి, నర్సింలు ముదిరాజ్, నాగులు, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటులో పారదర్శకత

కొల్చారం(నర్సాపూర్): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటులో పూర్తి పారదర్శకత పాటించాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. బుధవారం కమిటీల ఏర్పాటుపై మండలంలోని గ్రామాల ప్రత్యేక అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. కమిటీల ఏర్పాటులో గ్రామ స్వయం సహాయక సంఘాల సేవలను వినియోగించుకోవాలన్న లక్ష్యంగా కమిటీల ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సదస్సులో ఇరిగేషన్ ఏఈ మహేశ్ కుమార్, ఐకేపీ ఏపీఎం సుశీల్య, స్వయం సహాయక సంఘాల వీఓలు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మహిళ మృతి

చేగుంట(తూప్రాన్): ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మాసాయిపేట శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా రాజ్‌బొల్లారంకు చెందిన బిక్షీ(48)అనే మహిళ మాసాయిపేట మండలం చెట్లతిమ్మాయిపల్లి వైపుకు రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న గరుడ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

సమావేశాన్ని ఎలా వాయిదా వస్తారు? : సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులు ఉండగా సమావేశం ఎలా వాయిదా వస్తారని ఎంపీడీఓను ఎంపీటీసీలు నిలదీశారు. బుధవారం ఎంపీపీ రాకపోవడంతో వైస్ ఎంపీపీ సత్యానారాయణ గౌడ్ ఆలస్యంగా సమావేశాన్ని ప్రారంభించారు. ఆయా అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దామోదర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శివకుమార్, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సేవలు అందేనా..!

- పలు గ్రామాల్లో బీబీఎన్‌ఎల్ బాక్స్‌ల బిగింపు
- మూలన పడుతున్న పరికరాలు

టేక్మాల్ (మెదక్): పంచాయతీల్లో పాలన పారదర్శకత, ఆదాయ, వ్యయాల్లో కచ్చితత్వం ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం ఊరూరా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ–సేవలు అందించేందుకు చర్యలు చేపట్టింది. తెలంగాణ ఫైబర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని పల్లెలను ఇంటర్నెట్ అనుసంధానం చేసేందుకు భూగర్భ లైన్ల ద్వారా వైర్లు వేసి బీబీఎన్‌ఎల్ బాక్సును బిగించింది. జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పనులు చేపట్టింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పంచాయతీలకు ఇంటర్ నెట్ సేవలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు. ఇప్పటి వరకు ఒక్క పంచాయతీకి కూడా నెట్ కనెక్షన్ ఇవ్వలేదు. లైన్లు వేసి కంప్యూటర్లు ఇచ్చిన పంచాయతీల్లోనూ ఎక్కడా ఈ–సేవలు అందుబాటులోకి రాలేదు. ఇంకా కనెక్షన్ ఇచ్చే పనిలోనే ఉన్నారు.



టేక్మాల్‌లో వృథాగా ఉన్న బీబీఎన్‌ఎల్ బాక్స్

సమాచారం పొందుపర్చేలా..

గ్రామాల్లో జనన, మరణ, వివాహ తదితర ధ్రువీకరణ ప్రతాలను ఆన్‌లైన్‌లో అందించడం, టాక్స్ వసూళ్లు, పెన్షన్లు, గ్రామ ప్రణాళికలు, గ్రామసభల నిర్వహణ తదితర అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా పంచాయతీ నిర్వహణ మొత్తం పారదర్శకంగా ఉంటుందని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

అందుబాటులోకి వచ్చేనా..

జిల్లాలో 469 గ్రామాల్లో పనులు ప్రారంభించి బీబీఎన్‌ఎల్ వారు ప్రతి పంచాయతీలో ఇంటర్నెట్ కనెక్షన్ల బాక్స్‌లు బిగించారు. బిగించిన పరికరాలు మూలన పడుతున్నాయి తప్ప.. నెట్ సౌకర్యం మాత్రం రావటం లేదు. సగానికి పైగా పంచాయతీల్లో వీటిని బిగించనే లేదు. ఇవి ఎప్పుడు అందుబాటులోకి వస్తాయా అని పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల్లోని ప్రజలు, సిబ్బంది ఎదురు చూస్తున్నారు.

> **అధికారుల దృష్టికి తీసుకెళ్తాం**
>
> గ్రామాల్లో అన్ని సేవలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని జీపీలకు బీబీఎన్‌ఎల్ సంస్థకు సంబంధించిన బాక్స్‌ను బిగించారు. పూర్తిస్థాయిలో కనెక్షన్‌లు పూర్తికాలేదని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.
>
> –రియాజొద్దీన్, ఎంపీడీఓ, టేక్మాల్

కొనుగోళ్లు సజావుగా జరగాలి



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ జావీద్, పీఏసీఎస్ సీఈఓ హపీజొద్దీన్



చండూర్‌లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఏఓ బాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చండూర్ గ్రామంలో ఆయన ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. రైతులు పండించిన చివరిగింజ కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమ్య, రైతులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రేగోడ్(మెదక్): జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ జావీద్, పీఏసీఎస్ సీఈఓ హపీజొద్దీన్ కోరారు. మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్వింటాలు జొన్నలకు రూ.3వేల 180 ధర ఉందని తెలిపారు. ఎకరాకు ఎనిమిదిన్నర క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని చెప్పారు. జొన్నలు కలిగిన రైతులు సోమవారం నుంచి టోకెన్లు తీసుకోవాలని సూచించారు.

నేటి నుంచి ఓటర్ స్లిప్పుల పంపిణీ



బీఎల్‌ఓలతో మాట్లాడుతున్న తహసీల్దార్

శివ్వంపేట(నర్సాపూర్): ఓటర్లందరికి గురువారం నుంచి మే 6 వరకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. బీఎల్‌ఓలు ఓటరు స్లిప్పులు పంపిణీ చేసేటప్పుడు 13 రకాల్లో ఏదైన గుర్తింపు కార్డులు పోలింగ్ రోజు ఓటర్లు తెచ్చుకోవాలని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ షఫీయొద్దీన్, ఆర్ఐ కిషన్, సిబ్బంది ఉన్నారు.

రఘునందన్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు



కొల్చారం(నర్సాపూర్): అంసాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

రామాయంపేట(మెదక్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకుడు శంకర్‌గౌడ్ ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ మేరకు బుధవారం రామాయంపేట పట్టణంలోని 6, 12 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాది బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే మన మెదక్ పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

కొల్చారం(నర్సాపూర్): మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం చేశారు. బుధవారం ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు మండలంలోని అంసాన్‌పల్లి, నాయిని జలాల్‌పూర్ గ్రామాల్లో మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల శక్తి కేంద్రం ఇన్‌చార్జులు వెంకటేశం, దాసు, బూత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, రామకృష్ణ, భూమా గౌడ్, పార్టీ బాధ్యులు పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. కౌడిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాకేశ్, నాయకులు శేఖులు, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

నీలం మధును గెలిపిద్దాం

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



నీలం మధును ఆశీర్వదిస్తున్న మతపెద్దలు

మెదక్‌జోన్/ కౌడిపల్లి(నర్సాపూర్): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిద్దామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. నీలం మధు బుధవారం మాజీ ఎమ్మెల్యేలు హన్మంతరావు, మదన్‌రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. మొదట సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ ప్రాంతాన్ని ఆదాయ వనరుగా మాత్రమే మార్చుకుని, ప్రజల సంపాదను కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ చైర్మన్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కౌడిపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ముఖ్య కార్యకర్తలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నీలం మధును గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, శివాంజనేయులు, శేఖులు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **క్రీడాసామగ్రి అందజేత**



వెల్దుర్తి(తూప్రాన్): పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో చిన్నారులు, యువకులు ఎండలో తిరిగి అనారోగ్యం బారిన పడకుండా, క్రీడల్లో నైపుణ్యం పొందాలని మండలంలోని ఎం.జలాల్‌పూర్ తాజామాజీ సర్పంచ్ లతకృష్ణ క్రీడా సామగ్రి అందజేశారు. ఇండోర్, ఔట్‌డోర్ క్రీడలకు సంబంధించి రూ.15 వేల విలువజేసే క్రీడాసామగ్రిని అందజేసినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు.

◆ **ధ్వజస్తంభ ప్రతిష్ఠ పూజ**

నర్సాపూర్ రూరల్: మండలంలోని తుల్జారాంపేటలోని జగదాంబ ఆలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, యంత్ర ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు వాల్దస్ మల్లేశ్‌గౌడ్, సర్పంచ్ సామ్యా నాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో శ్రీ గురుపీఠంలో బుధవారం బాలాయలంలో విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. గ్రామ శివారులో శ్రీ గురుపీఠం నిర్మాణానికి హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ ముందుకు వచ్చారు. అందులో భాగంగా బుధవారం గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి సాయిబాబా, దత్తాత్రేయ స్వామి విగ్రహాలను సంకీర్తనతో నగర గురుపీఠం వరకు ఊరేగించారు. అనంతరం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా నాగారం సాయిదర్బార్ మోహన్‌రావు బృందం భజన చేశారు. త్వరలోనే శ్రీ గురుపీఠంలో సాయిబాబా, దత్తాత్రేయ ఆలయ నిర్మాణ పనులు పూర్తి ఆధ్యాత్మక కేంద్రంగా గూడూర్ గ్రామాన్ని చేస్తానని ఆలయ నిర్మాణ ఫౌండర్, చైర్మన్ శివకుమార్‌గౌడ్ అన్నారు. ఆలయ నిర్మాణంలో భక్తులు వారికి తోచిన విధంగా సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమార్‌గౌడ్, భిక్షపతియాదవ్, శ్రీనివాస్‌రావు, లక్ష్మీకాంతరావు, సుదర్శన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, కొండల్, మైసయ్యయాదవ్, హన్మంత్, చెన్నారెడ్డి, భాస్కర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి నామినేషన్



ర్యాలీ నిర్వహిస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్

మెదక్ కలెక్టరేట్: ధర్మసమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్ బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మెదక్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



పెద్దశంకరంపేట(మెదక్): టెంకటిలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కోరారు. బుధవారం పెద్దశంకరంపేట మండలంలోని బుజ్రాన్‌పల్లి, టెంకటి, కోళపల్లి, బూర్గుపల్లి తదితర గ్రామాల్లో ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మిమోసపోవద్దని, కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, రైతు సమన్వయసమితి మాజీ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, రాములు, విఠల్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

వెంకట్రామిరెడ్డిని గెలిపించండి

చేగుంట(తూప్రాన్): మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుసేన్ అన్నారు. బుధవారం చేగుంటలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో వెంకట్రామిరెడ్డికి 11 ఏళ్ల కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. సమావేశంలో మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌అలీ, రబ్బానీ, రహీమొద్దీన్, వాహిద్, మీర్‌గయాజొద్దీన్, సాదుల్లా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో 93 శాతం ఉత్తీర్ణత

టేక్మాల్(మెదక్): మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నరేష్ అనే విద్యార్థి 928 మార్కులు సాధించి, కళాశాల టాపర్‌గా నిలవగా, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో మహేశ్వరి 460 మార్కులు సాధించింది.

టేక్మాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 65.5శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుభాష్ చంద్ర తెలిపారు.

ఫస్ట్ ఇయర్ 12 శాతం, సెకండ్ ఇయర్ 32 శాతం..

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజి ఇంటర్మీడియట్లో ఆశించిన ఫలితాలు రాలేదు. ఫస్ట్ ఇయర్‌లో 26 మంది విద్యార్థులకు 3 మాత్రమే ఉత్తీర్ణత సాధించగా.. 12 శాతం, సెకండ్ ఇయర్‌లో 25 మంది విద్యార్థులకు 8 మంది ఉత్తీర్ణత 32 శాతంగా నమోదు అయింది. తక్కువ మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఉత్తీర్ణతలో వెనకబడి పోయారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 54 శాతం , ఫస్ట్‌ఇయర్‌లో 42 శాతం, మోడల్‌స్కూల్ ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 24 శాతం, ఫస్ట్ ఇయర్‌లో 21 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

గురుకులంలో 63శాతం ఉత్తీర్ణత

నర్సాపూర్: తమ గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు 63శాతం ఉత్తీర్ణత సాధించారని అల్లూరి సీతరామరాజు గిరిజన బాలుర గురుకుల కాలేజీ ప్రిన్సిపాల్ భిక్షమయ్య తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 71శాతం ఉత్తీర్ణత శాతం నమోదు అయిందన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 72శాతం ఉత్తీర్ణులు అయ్యారని ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. తమ కాలేజీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు 148మంది విద్యార్థులు రాయగా 108మంది ఉత్తీర్ణులు అయ్యారని, 72శాతం ఉత్తీర్ణత శాతం నమోదు అయిందని ఆయన చెప్పారు. కాగా ప్రథమ సంవత్సరంలో 168 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 115మంది ఉత్తీర్ణులు అయ్యారని, 68.4 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు అయింది.

రేగోడ్ మోడల్ జూనియర్ కళాశాలలో..

రేగోడ్(మెదక్): మోడల్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ జయప్రకాశ్ తెలిపారు. మొదటి సంవత్సరంలో 69 శాతం (బాలికలు 84 శాతం, బాలురు 56శాతం), ద్వితీయ సంవత్సరంలో 88 శాతం (బాలికలు 100 శాతం, బాలురు 78 శాతం) ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 959/1000 మార్కులతో కళాశాల టాపర్ గా గొల్లమల్లేశ్, మొదటి సంవత్సరంలో 446/470 మార్కులతో కళాశాల టాపర్‌గా సింధూ నిలిచారని చెప్పారు.

మే 24న సప్లిమెంటరీ పరీక్షలు

మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్ తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఫీజును ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు చెల్లించవచ్చని సూచించారు.



మల్లేశ్ (959)



సింధూ (446/470)



నరేష్, (928/1000)



పావని, (460/470)



మానస (967)



మల్లేశం(912)



(952) బూలీబాయి



సాయికిరణ్(964)



మహేష్(960)



రాకేష్ (923)



కీర్తన(951)



భవాని (464)



కీర్తన (428)



మనీష (బైపీసీ 942)



మహేశ్‌బాబు (903)

ఇంటర్ ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 93.25శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంరావు తెలిపారు.

మోడల్ స్కూల్‌లో 70శాతం ఉత్తీర్ణత

నర్సాపూర్ రూరల్: మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్ ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 70 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 50శాతం ఉత్తీర్ణత సాధించారు. నారాయణపూర్ గిరిజన బాలికల పాఠశాల విద్యార్థులు సెకండియర్‌లో 82శాతం, ఫస్ట్ ఇయర్ 52 శాతం ఉత్తీర్ణత సాధించారు.

కౌడిపల్లి ఎంజేపీలో వందశాతం ఉత్తీర్ణత

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి ఎంజేపీ గురుకుల కళాశాల ద్వితీయ సంవత్సరంలో 41మంది విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ తెలిపారు. దీంతోపాటు ప్రథమ సంవత్సరంలో 91శాతం ఉత్తీర్ణత సాధించారు. తునికి ఎంజేపీలో ప్రథమ సంవత్సరం 94శాతం, ద్వితీయ సంవత్సరం 97శాతం, కౌడిపల్లిలోని ఎస్టీ గురుకులంలో ప్రథమ సంవత్సరం 84శాతం, ద్వితీయ సంవత్సరం 92శాతం, కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 57శాతం, ద్వితీయ సంవత్సరంలో 71శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్‌లో 79 శాతం ఉత్తీర్ణత

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రం హవేళి ఘణాపూర్ మహాత్మా జ్యోతిరావుపూలె జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

చిన్నశంకరంపేటలో ..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల ఫలితాలలో 82 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులు మానస ఎంపీసీలో 967, మల్లేశం బైపీసీలో 912 మార్కులు సాధించింది.

టీఎస్ మోడల్ కళాశాలలో 63శాతం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్‌లో 63 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

టీఎస్ డబ్ల్యూఆర్‌ఎస్ 100శాతం ఉత్తీర్ణత

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్‌ఎస్ ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు 100 శాతం, ప్రథమ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 80 శాతం, ప్రథమ సంవత్సరంలో 70.49 శాతం ఉత్తీర్ణత సాధించారు.